ప్రజాశక్తి

గురువారం 2 అక్టోబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

పాత స్టాక్ ఏం చేయాలి?

- జిఎస్‌టి అమలుపై వ్యాపారుల వాదన
- మార్కెట్‌లో సరకులు కొంటే తగులే... మిగులేది?
- ఘనమైన ప్రచారం.. ఏదీ కార్యరూపం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

కేంద్రంలోని బిజెపి సర్కారు దేశ ప్రజలకు 'సూపర్ గిఫ్ట్-జిఎస్‌టి' అంటూ చేసుకుంటున్న ప్రచారం కార్యరూపం దాల్చడం లేదు. ఎంఆర్‌పి ధరల్లో మార్పు కానరాలేదు. దేశంలో దీపావళి, దసరాకు ముందే జిఎస్‌టి పండగ వచ్చేసిందన్న బిజెపి ప్రచారం అంతా పేలని బాంబులా తుస్‌మంది. 'ఈ ఏడాది సెప్టెంబర్ 22 నుంచి కొత్త జిఎస్‌టి స్లాబ్‌లు అమల్లోకి వచ్చేశాయి... దేశం అంతా పండగ చేసుకోండి' అంటూ కేంద్రంలోని బిజెపి పెద్దలు, రాష్ట్రంలోని కూటమి పార్టీల ప్రచారానికి, ఆచరణకు వ్యత్యాసం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. జిఎస్‌టి తగ్గింపులు కేవలం సంబరాలకేనా ఆచరణలో అమలు చేస్తారా? అంటూ విశాఖలో పలు దుకాణాల్లో కస్టమర్లు పలువురు వ్యాపారులను బుధవారం ప్రశ్నించడం కనిపించింది. ముఖ్యంగా రోజువారీ పప్పులు, ఉప్పులు, బియ్యం, నూనెలు చింతపండు, ఎండుమిర్చి, ఇడ్లీ రవ్వ, బొంబాయి రవ్వ, మినపప్పు, బెల్లం, సన్‌ఫ్లవర్, ఫ్రీడమ్ ఆయిల్స్, వేరుశెనగలు వంటి నిత్యావసర వస్తువులపై కస్టమర్లకు చేదు అనుభవమే ఎదురవుతోంది. ఇంట్లో మహిళలకు సూపర్ సేవింగ్స్ అంటూ 'కూటమి' పెద్దలు ఊదరగొడుతున్నారే తప్ప ప్రతి వస్తువుపైనా 'తగులే' గాని ఒక్కపైసా మిగులు కానరావడం లేదని మహిళలు గగ్గోలు పెడుతున్నారు.

పాత స్టాక్-ఎంఆర్‌పిలేనంటూ వ్యాపారుల వాదన

పాత స్టాక్‌లు మార్కెట్‌లోని అన్ని షాపుల్లో ఉన్నాయని ఆ స్టాక్ అయిపోయినంతవరకూ కొత్త జిఎస్‌టి స్లాబ్‌లను అమలు చేయడం కష్టమని వ్యాపారులు చెబుతున్నారు. తాము పాత జిఎస్‌టిపైనే కొనుక్కుని స్టాక్ చేసుకున్నట్లు చెబుతున్నారు. 99 శాతం వస్తువులు, సేవ పన్నులు 5 శాతం, 18 శాతం తగ్గింపు అంటూ చేసే ప్రకటనలు ఆచరణలో అమలు కాకపోవడంతో ఇంకా ఎన్ని నెలలు వేచిఉండాలో ప్రజలకు అర్థం కాని పరిస్థితి నెలకొంది. కేంద్రానికి వత్తాసుగా రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం జిఎస్‌టి సంబరాలకు అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లను, అధికార యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పిలుపునిచ్చింది.

కిరాణాపై ఎలా ఉండేది?

కేంద్ర ప్రభుత్వం చెప్పేదాని ప్రకారం కిరాణా సామగ్రిపై గతంలో 18శాతం - 12 శాతం- 5శాతం ఇలా మూడు స్లాబ్‌లలో జిఎస్‌టి పన్ను విధించగా తాజాగా దీన్ని కొన్ని వస్తువులపై పూర్తిగా తొలగించడంతో పాటు మరికొన్ని వస్తువులపై 5శాతం వరకూ తగ్గించినట్లు చెబుతున్నారు. రోజువారీ నిత్యావసరాలపై గతంలో 12శాతం, 18శాతం పన్నులు ఉండేవి. తాజాగా 5శాతానికి తగ్గించినట్లు కేంద్రం చెబుతోంది. విశాఖ నగరంలో పాదరక్షలపై 12శాతం జిఎస్‌టియే కొనసాగుతోంది. పలు షాపుల్లోకి వెళ్లే జనానికి దసరాతో చేదు అనుభవం ఎదురైంది. 12శాతాన్ని కొత్త జిఎస్‌టి ప్రకారం 5శాతం చేయాల్సి ఉంది. కానీ అమలు కావడం లేదు. పాత జిఎస్‌టి పద్ధతినే

మిగతా 2లో..

దసరా జోష్

కిటకిటలాడుతున్న వస్త్ర దుకాణాలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : దసరా రావడంతో అందరి ఇళ్లలో సందడి మొదలైంది. నూతన వస్త్రాలు, నూతన ఎలక్ట్రికల్ సామాన్లు, బంగారు నగలు తదితరాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఎక్కడ చూసినా బారులు తీరి కనిపిస్తున్నారు. రోడ్లన్నీ రద్దీగా మారాయి. ఎన్నడూ లేని విధంగా ఈసారి పెద్దపెద్ద షాపింగ్ మాల్స్‌లో వస్త్రాల వ్యాపారంలో కొత్త ఒరవడి కనిపిస్తోంది. దాదాపు అన్ని షాపింగ్ మాల్స్‌లో రూ.1000 దాటి వస్త్రాలను కొనుగోలు చేసే వారికి విలువైన బహుమతులను అందజేస్తున్నారు. కొన్ని షాపింగ్ మాల్స్‌లో ఒక చీర కొంటే మరొకటి ఫ్రీ, రెండు కొంటే ఒకటి ఫ్రీ వంటి ఆఫర్లు ప్రకటించి అమ్మకాలు చేస్తున్నారు. జిఎస్‌టి తగ్గటంతో వస్త్రాలు ధరలు కూడా తగ్గాయని నమ్మబలికే

మిగతా 2లో..

వినియోగదారులకు విశాఖ డెయిరి వారి

విజయదశమి శుభాకాంక్షలు

VISAKHA DAIRY ...The Health of India

200కి పైగా పాలు, పాల ఉత్పత్తులు, ఐస్‌క్రీమ్స్, బేకరి ఉత్పత్తులు ఇప్పుడు విశాఖ డెయిరి పార్లర్ లలో లభ్యం

Bennett & Coleman THE TIMES OF INDIA

7th EDITION TIMES BUSINESS AWARDS ANDHRA PRADESH - 2025

Trusted Dairy Products

Sri Vijaya Visakha Milk Producers Company Ltd.

VISAKHA DAIRY

ఆడారి ఆనంద్ కుమార్

ఛైర్మన్ - విశాఖ డెయిరి

విశ్వసనీయమైన డెయిరి ఉత్పత్తులతో

TIMES BUSINESS AWARDS - 2025

శ్రీ విజయ విశాఖ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ (విశాఖ డెయిరి)

పొందినది

Wishing all the Members a joyous and Happy DUSSEHRA & DIWALI

25 YEARS 2000-2025

THE VISAKHA MAHILA MUTUALLY AIDED CO-OPERATIVE SOCIETY LTD.

(Regd. No.AMC/DCO/2000/458)

H.O.: D.No. 18-197, Opp. Vuda Apartments, H.B.Colony Post, Seethammadhara, Visakhapatnam-530 022. Ph: 98856 71255

Established by women, running successful by women and paying devidend from last 25 years

Term Deposits Rates w.e.f. 01-10-2023	Time Period	Interest Rate	Interest on Rs.1,00,000/- per month
	91-180 days	7%	-
	181-364 days	9%	-
	1 Year & above	11%	917-00
	2 Years & above	12%	1000-00
	3 Years & above	13%	1083-00

DOUBLE YOUR MONEY IN JUST 65 MONTHS

FULLY COMPUTERISED / AIR CONDITIONED

- Gold Loans and Housing Loans are available
- Interest Rates are subject to change without any prior notice.
- Interest on Savings Deposits are paid every half-year.
- TDS to Members, Lockers are available.
- Before maturity Deposits interest @ 5% only.

Cumulative Term Deposit interest is compounding quarterly and paid on maturity

OUR BRANCHES

Adarsanagar	0891-2526505	Sheela Nagar	0891-2750523
China Waltair	7494847464	Muralinagar	8143517934
Dabagardens	8184856999	Gajuwaka	0891-2753566
Seethammadhara	0891-2704555	Yelamanchili	08931-230095
Prahladapuram	0891-2794028	Kakinada	9393416666
Gopalapatnam	6309911555	Gudivada	08674-249222

Working hours : Monday to Saturday : 9.30 A.M. to 6 PM (Second Saturday & Sundays Holiday)

SAVE TODAY - SECURE TOMORROW WITH THE VISAKHA MAHILA M.A. CO-OP SOCIETY LTD.

నేడు రేపు భారీ వర్షాలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : వాతావరణంలో మార్పుల వల్ల జిల్లాలో బుధ, గురు, శుక్ర వారాలలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు జిల్లా కలెక్టరేట్, విశాఖ, భీమిలి ఆర్‌డిఒ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్ భవానీ శంకర్ తెలిపారు. ఇబ్బందులు ఎదురైతే కలెక్టర్ ఆఫీస్ కంట్రోల్ రూమ్ 0891-2590100, 0891-2590102, విశాఖ రెవెన్యూ డివిజనల్ అధికారి 8500834958, భీమిలి రెవెన్యూ డివిజనల్ అధికారి 8074425598 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

కస్టమర్లకు, సిబ్బందికి, బంధుమిత్రులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు మరియు శ్రేయోభిలాషులకు

విజయదశమి శుభాకాంక్షలు.

సర్వమంగళమాంగళ్యే
శివే సర్వార్థ సాధకే...
శరణ్యే త్రయంబకే దేవీ
నారాయణీ నమోస్తుతే....

OUR PRIME PROJECTS @ PRIME LOCATIONS

AKR GARDEN CITY MEGA GATED OPEN VILLA PLOTS @ CHELLURU,

MLA Township @ KOTHAVALASA

MLA Township @ BHOGAPURAM

Upto 70% Bank Loan Facility!

స్వాతి SIP

Swathi Infra Projects (P)Ltd.

INHERITED COMMITMENT

- Suresh Reddy Managing Director

CONTACT: 93 55 55 88 99 / 81 43 63 78 78

మత్స్యకారులకు లబ్ధి చేకూరేలా ప్రణాళికలు

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ప్రతి మత్స్యకారునికి లబ్ధి చేకూరేలా ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్‌లో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం అమలుపై సమీక్షించి, కొత్తగా లబ్ధిదారుల ఆమోదంపై చర్చించి, బోటు, ఇంజన్లు, వలలు, ట్రాన్స్పాండర్స్, బెడ్ యూనిట్లను ప్రతిపాదించారు. బ్యాక్ యార్డ్ ఆర్నమెంటల్ హ్యాచరీలు, సి సీడ్ పెంపకంపై దృష్టి సారించాలని జెడి ఫిషరీస్‌ను కలెక్టర్ ఆదేశించారు. సమావేశం అనంతరం తిమ్మాపురం మహిళా మత్స్య కార సంఘానికి విశాఖపట్నం పోర్టు సిఎస్ఆర్ నిధులతో చేపల రవాణా వాహనాన్ని జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సమావేశానికి జెడ్పీ సిఇఒ పి.నారాయణమూర్తి, జిల్లా వ్యవసాయాధికారి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

పాత స్టాక్ ఏం చేయాలి?

వ్యాపారులు అనుసరిస్తుండడం అనేక నిత్యావసర సరకుల విషయంలో కొనసాగుతోంది. విశాఖ నగరంలోని సాగర్‌నగర్‌లో ఒక షాపు యజమానిని ప్రశ్నించిన కస్టమర్లతో మాట్లాడుతూ 'ఇంకా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కాలేదని, కొత్త స్టాక్‌తో కొత్త బిల్లులు వస్తే అప్పుడు అమలు చేస్తామంటూ ప్రస్తుతానికి పాత జిఎస్‌టిలోనే సరకులు కొనాలంటూ చెబుతున్నారు. పాత ఎంఆర్‌పిలకే అమ్ముతామని తెగేసి చెబుతున్నారు. ధరలు సవరించేసినట్లు విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ అధికారులు చెబుతున్నారు.

దసరా జోష్

ప్రయత్నం చేస్తున్నారు. అయితే వస్త్రాల ధరలు తగ్గలేదు. నగరంలో పెద్ద పెద్ద బంగారం దుకాణాలకు కొదవలేదు. ఎప్పటికప్పుడు కొత్త కొత్త దుకాణాలు ఈ రంగంలో వస్తూనే ఉన్నాయి. ఒకవైపు బంగారం ధర ఆకాశాన్ని అంటే విధంగా ఉన్నప్పటికీ, నగరంలో బంగారం కొనుగోలు చేసే ప్రజలు దుకాణాల వద్ద అధికంగా కనిపిస్తున్నారు. మోటారు సైకిళ్లు, కార్లపై జిఎస్‌టి బాగా తగ్గింది. 28 శాతంగా ఉండే జిఎస్‌టిలో 10 శాతం తగ్గడంతో వీటి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. టీవీలు, ఫ్రిజ్‌లు, ఎసిలు, వాషింగ్ మిషన్లు, కూలర్ల అమ్మకాలు కూడా జోరుగా సాగుతున్నాయి. వీటిపై కూడా జిఎస్‌టి బాగా తగ్గింది. రైల్వే వంటి సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు దసరా బోనస్ 73 రోజులకు ఒకేసారి ఇవ్వడంతో, బోనస్ సొమ్ముతో విలువైన వస్తువులను, పరికరాలను కొందరు కొనుగోలు చేస్తుంటే, కొందరు బంగారం వంటి ఆభరణాలను కొనుగోలు చేస్తున్నారు.

కిరాణా, ఫ్యాన్సీ దుకాణాల్లో సందడి కనిపిస్తోంది. జిఎస్‌టి తగ్గిందని చెబుతున్నా, కిరాణా సరుకులు, నిత్యావసర వస్తువుల ధరలపై మాత్రం ఆ తగ్గింపు అమలు కావడం లేదు. దాదాపు అన్నిచోట్ల పాత ధరలకే అమ్మకాలు చేస్తున్నారు. వీటిని ప్రజలు ప్రశ్నిస్తే, పాత స్టాక్ కావడంవల్ల తగ్గించలేకపోతున్నామని వర్తకులు చెప్పి తప్పించుకుంటున్నారు. విశాఖ డెయిరీ వారు తమ ఉత్పత్తుల ధరలను జిఎస్‌టి తగ్గడంతో తగ్గించి అమ్మకాలు చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే ప్రజలు నిత్యం కొనుగోలు చేసే పాలు, పెరుగుపై జిఎస్‌టి తగ్గింపు లేకుండా పాత ధరలకే అమ్ముతున్నారు. టెట్రా పాల ధర తగ్గించి విక్రయిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈసారి దసరా, గాంధీ జయంతి ఒకే రోజున వచ్చాయి. గాంధీ జయంతి రోజున చేపలు, మాంసం అమ్మకాలు జరపవద్దని జివిఎంసి కమిషనర్ కేతన్‌గార్గ్ ఈసరికే ప్రకటించారు. దీంతో ఒకరోజు ముందుగానే మాంసం ప్రియులు మటన్, చికెన్ దుకాణాల వద్దకు వెళ్లి అవసరమైన మేరకు వాటిని కొనుగోలు చేసి, మరుసటి రోజు కోసం భద్రపరుచుకుంటున్నారు. ఎన్ని అభ్యంతరాలు ఉన్నప్పటికీ, దసరా రోజున చికెన్, మటన్ అమ్మకాలు యథావిధిగా ఉంటాయని సంబంధిత వ్యాపారులు ధీమాగా చెబుతున్నారు.

నేటి నుండి బీచ్ రోడ్‌లో ఖాదీ సంత

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ : బీచ్ రోడ్డులోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా మైదానంలో గురు, శుక్రవారాల్లో ఖాదీసంత నిర్వహించనున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు ఎంఎంఎన్ పరుశురామ్ రాజు తెలిపారు. బుధవారం ఉదయం బీచ్ రోడ్‌లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇంటింటా స్వదేశీ అనే నినాదంతో స్వదేశీ వస్తువుల తయారీదారులను ప్రోత్సహించే ఉద్దేశంతో చేనేత, హస్తకళల సంబంధించిన 70 స్టాళ్లను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు.

స్వచ్ఛతా హీ సేవా వాక్‌థాన్

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ : ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు డిఆర్ఎం లలిత్ బోహ్రా నేతృత్వంలో రైల్వే స్పోర్ట్స్ స్టేడియం నుండి డిఆర్ఎం కార్యాలయం మీదుగా విశాఖపట్నం రైల్వే స్టేషన్ వరకు రైల్వే ఉద్యోగులు వాక్‌థాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వాల్తేర్ డివిజన్ చేపట్టిన కార్యక్రమాలను బోహ్రా వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మనోజ్ కుమార్ సాహూ, శాంతారామ్, ప్రవీణ్ భాటి, ఎం.హరనాథ్ పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : హెచ్‌పిసిఎల్ సౌజన్యంతో ఆర్‌టిసి ద్వారకా బస్ స్టేషన్‌లో సిబ్బందికి ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా స్వచ్ఛభారత్ కిట్లు 200 పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ డైరెక్టర్ రామకృష్ణ, ఆర్‌టిసి ఆర్ఎం బి.అప్పలనాయుడు, పద్మావతి పాల్గొన్నారు.

విశాఖపట్నం -చర్లపల్లి మధ్య దసరా ప్రత్యేక రైలు

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ : దసరా సందర్భంగా ప్రయాణికుల అదనపు రద్దీని తగ్గించడానికి, తూర్పు కోస్ట్ రైల్వే విశాఖపట్నం నుండి చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. ఈ క్రమంలో రైలు నెంబర్ 08589 విశాఖపట్నం - చర్లపల్లి స్పెషల్ రైలు ఈ నెల 3వ తేదీ రాత్రి 7.30 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 10.00 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నెంబర్ 08590 చర్లపల్లి-విశాఖపట్నం ప్రత్యేక రైలు ఈ నెల 4వ తేదీ రాత్రి 20.00 గంటలకు చర్లపల్లి నుండి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు దువ్వాడ, అనకాపల్లి, ఎలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, అనపర్తి, రాజమండ్రి, నిడదవోలు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి పాగిలాల, నడికుడిపల్లి మీదుగా ప్రయాణిస్తుంది.

నేడు మాయా రావణుని దహనం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద గురువారం మహాత్మాగాంధీ జయంతితోపాటు, మానవ సమాజాన్ని పట్టిపీడిస్తున్న సాంఘిక దురాచారాలకు, దురవ్యసనాలకు, దుర్గుణాలకు ప్రతిరూపమైన మాయా రావణుని దహనం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు బ్రహ్మ కుమారీస్ మీడియా వింగ్ ప్రతినిధి రామేశ్వరి తెలిపారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, సాంస్కృతిక కార్యక్రమాలు, దసరా పండుగ ఆధ్యాత్మిక రహస్యాన్ని వివరించారు. గాంధీ విగ్రహం వద్ద గురువారం సాయంత్రం 4.30 గంటలకు జరిగే రావణ దహనం కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, సంఘ మిత్ర సూరిబాబు, సీనియర్ జర్నలిస్ట్ ఆర్.నాగరాజు పట్నాయక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జిఎస్‌టి తగ్గుదల బోర్డులు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : మందుల ధరలపై జిఎస్‌టి తగ్గింపు చేస్తూ కేంద్రం చేసిన నిర్ణయం అమలులోకి వచ్చినందున, ఆ మేరకు మందుల ధరలు తగ్గిన విషయాన్ని వినియోగదారులకు తెలిసేలా అన్ని మెడికల్ షాపులు వద్ద సైన్ బోర్డులను నిర్వాహకులు ఏర్పాటు చేయాలని ఔషధ నియంత్రణ పరిపాలన అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.విజయ్ కుమార్ ఆదేశించారు. బోర్డులు ఏర్పాటు చేయని దుకాణాలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. సవరించిన జిఎస్‌టి నిబంధనల అమలుకు సమగ్రమైన తనిఖీలు చేయాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. బుధవారం ఉమ్మడి జిల్లాలో, విశాఖపట్నం మహారాణిపేట, మధురవాడ, ఎంవిపి కాలనీ, ఆరిలోవ, గాజువాక, చిన్న గంట్యాడ, కూర్మన్నపాలెం, అనకాపల్లి, కశింకోట ప్రాంతాలలో 32 షాపులపై ఆకస్మిక తనిఖీలు చేయగా వీటిలో 25 షాపులు సైన్ బోర్డులు ప్రదర్శించగా, 7 షాపులు ప్రదర్శించలేదని తెలిపారు. వీటిపై తదుపరి చర్యలకు డైరెక్టర్ జనరల్‌కు నివేదిక సమర్పించినట్లు పేర్కొన్నారు. జిఎస్‌టి సైన్ బోర్డులు ఏర్పాటు చేయకుండా అమ్మకాలు జరిపితే వినియోగదారులు సిఆర్‌యు 91 8632330909 నెంబర్‌కు గాని, dca-grams@ap.gov.in మెయిల్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

పూర్ణా మార్కెట్‌లో చిరు వ్యాపారుల తొలగింపు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పూర్ణా మార్కెట్‌లో చిరు వ్యాపారులను బుధవారం వన్ టౌన్ పోలీసులు బలవంతంగా తొలగించారు. దసరా వరకు ఆపరేషన్ లంగ్స్‌కు విరామం ఇచ్చామని, నగరంలో బడ్డీలు, తోపుడు బండ్లు తొలగింపు చేయరాదని నిర్ణయించినట్లు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ప్రకటించినప్పటికీ వన్‌టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ జి.అప్పారావు పర్యవేక్షణలో పూర్ణామార్కెట్ వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రోడ్డు మీద చిరు వ్యాపారులను తొలగించారు. దసరా ముందు వ్యాపారులను తొలగించడం సర్వత్రా విమర్శలకు తావిచ్చింది. రోడ్డుకు అడ్డంగా స్టాపర్ బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల కార్లలో వచ్చిన వారు పార్కింగ్ లేక అవస్థలు పడ్డారు.

మేయర్, కమిషనర్ విజయదశమి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నగర ప్రజలకు జివిఎంసి మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్ గార్గ్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాలలో ఆనంద వెలుగులు నింపాలని దుర్గాదేవిని కోరుకున్నట్లు వారు పేర్కొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SOECIAL JUDGE FOR TRIAL UNDER S.C AND S.T CASES-MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-IV ADDITIONHAL DISTRICT JUDGE, AT VIZIANAGARAM. M.O.P. 246/2025.

Between:
Gulivindala Dushyanth is being minor represented by his father and natural guardian Sri Gulivindala Narasimhulu ...Petitioners.
And:
Sri Lenka Eswara Rao, etc., ...Respondents.
To:
The Respondent No.2:
Sri Chinthakayala Mukundha Rao, S/o Sesha Rao, Hindu, aged about 35 years, owsner of Auto being No. AP 39 UL 5293, residing at Door No.3-96, Prasadavani palem village Anandapuram Mandal, Visakhapatnam District

Take notice that the above petition filed by the Petitioners under Section 166 of M.V. Act against you and others for grant of compensation and the said case stands posted to **16-10-2025 at 10:30 am** before the above Honourable Court for your appearance, failing which the matter will be decided in your absence.

B.V.R.K. PRASAD
Advocate for the Petitioners
Plot No.90, SBI Colony,
VIZIANAGARAM-3
Cell: 9440345437

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM E.P. 282/2024 in O.S.90/2024

Between:
Gollapalli Rajesh ...D.Hr/Plaintiff
And:
Varanasi Srinivas ...J.Dr/Defendant
NOTICE
To, **The J.Dr:**
Varanasi Srinivas,
S/o. late Venkata Rao, Hindu, aged about 52 years, East Coast Railway, Employee, P.F. No.07333833, Designation: Senior G.T.M., Department: Running /Operating, Previously R/at Railway Quarter No.415/B, Type-II, Jail Area, Dondaparthi, Visakhapatnam and Presently R/at Railway Quarter No.475/A, Wireless Colony, Near D.R.M. Office, Visakhapatnam.

Please take notice that the above named D.Hr has instituted the above E.P. against the above J.Dr and the said E.P. stands posted on **22-10-2025** for your appearance, on that day at **10:30 A.M.** you should appear before the afore said Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.

PONUGUPATI SRINIVASA RAO,
Advocate,
Visakhapatnam,
Cell: 9346312097.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, గాజువాక O.S.No. 28/2025

పిటీషన్:
శోభ వెంకటరాజు Rep.by his GPA Holder జెర్రిపోతుల సోమునాయుడు ... వాది
అండ్:
అమరపిల్లి జ్యోతిశ్రీ మరియు ఇతరులు ... ప్రతివాదులు
నోటీసు
టు:
ప్రతివాది నెం.3: అమరపిల్లి సాయిశ్రీ D/o. (L) వెంకటరామయ్య, C/o. అమరపిల్లి చెల్ల రమణరావు, డో.నెం.3-133-4-1బి గల్లవానిపాలెం, అగనంపూడి, గాజువాక, విశాఖపట్నం.
ప్రతివాది నెం.4: అమరపిల్లి సోమనాధ్‌రావ్ S/o. (L) వెంకటరామయ్య, డో.నెం.9-37-11, మంగాపురంకోలనీ, నియర్ కళాభారతి, మద్దిలపాలెం, విశాఖపట్నం. సెల్: 9640650880.

పై నెంబరు గల కేసులో శోభ వెంకటరాజు Rep. by his GPA Holder జెర్రిపోతుల సోమునాయుడు మీపై O.S.No.28/2025 Declaration and Recovery of Possession కొరకు వేసియున్నారు. కావున పై దావాలో కోర్టు వారు మీ హాజరుకొరకు **తేది:17-10-2025కి** వాయిదా వేసియున్నారు. కావున పై దినమున మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని **ఉదయం 10-30 గం||లకు** పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(By Order of the Hon'ble Court)
B.YASODHARA VEDAMANI
K.V.RAMANA & K.RAHUL
Advocates, Gajuwaka,
Visakhapatnam.
Cell : 9246621519, 9248809471

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, గాజువాక I.A.No. 107/2025 in O.S.No. 28/2025

పిటీషన్:
శోభ వెంకటరాజు Rep.by his GPA Holder జెర్రిపోతుల సోమునాయుడు ... పిటీషనర్
అండ్:
అమరపిల్లి జ్యోతిశ్రీ మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్
నోటీసు
టు:
రెస్పాండెంట్ నెం.3: అమరపిల్లి సాయిశ్రీ D/o. (L) వెంకటరామయ్య, C/o. అమరపిల్లి చెల్లరమణరావు, డో.నెం. 3-133-4-1బి గల్లవానిపాలెం, అగనంపూడి, గాజువాక, విశాఖపట్నం.
రెస్పాండెంట్ నెం.4: అమరపిల్లి సోమనాధ్‌రావ్ S/o. (L) వెంకటరామయ్య, డో.నెం.9-37-11, మంగాపురంకోలనీ, నియర్ కళాభారతి, మద్దిలపాలెం, విశాఖపట్నం. సెల్: 9640650880.

పై నెంబరు గల కేసులో శోభ వెంకటరాజు Rep. by his GPA Holder జెర్రిపోతుల సోమునాయుడు మీపై O.S.No.28/2025 Declaration and Recovery of Possession కొరకు వేసియున్నారు. సదరు దావాలో ప్రతివాదులు దావా ఆస్తిలో ఎటువంటి Further Construction చేయకుండా Temporary Injunction కొరకు I.A.No. 107/2025 in O.S.No. 28/2025లో Petition వేసియున్నారు. కావా సదరు Petitionలో కోర్టు వారు మీ హాజరు కొరకు **తేది:17-10-2025కి** వాయిదా వేసియున్నారు. కావున పై దినమున మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని **ఉదయం 10-30 గం||లకు** పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనియెడల పై Petition మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

(By Order of the Hon'ble Court)
B.YASODHARA VEDAMANI
K.V.RAMANA & K.RAHUL
Advocates, Gajuwaka,
Visakhapatnam.
Cell : 9246621519, 9248809471

సైబర్ మోసాలపై అప్రమత్తత

- బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్

బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతను మరింత పెంచాలని, సైబర్ మోసాలపై అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ సూచించారు. జూన్ క్వార్టర్ బ్యాంకర్ల జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పలు అంశాలపై బ్యాంకర్లకు దిశానిర్దేశం చేశారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన శిబిరాలు, ర్యాలీలు నిర్వహించాలని చెప్పారు. అధిక మొత్తంలో ఆర్థిక లావాదేవీలు జరిగే సమయంలో బ్యాంకర్లు సునిశిత పరిశీలన చేయాలని, అనుకోని రీతిలో ఎవరైనా ఒత్తిడికి గురైనా, సందేహాస్పద వ్యవహార శైలి ఉన్నా గమనించి తగిన చర్యలు చేపట్టాలని, ఆపదలో ఉన్నవారికి సహకారం అందించాలని సూచించారు. విశాఖపట్టణంలో ఇటీవల జరిగిన పలు ఘటనలను సోదాహరణంగా వివరిస్తూ బ్యాంకర్లు ప్రజలకు ఇలాంటి విషయాల్లో అండగా నిలవాలని హితవు పలికారు. సామాన్యులు రైతుల ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, సులభతర విధానంలో రుణాలు మంజూరు చేయాలని సూచించారు. స్వయం ఉపాధి నిమిత్తం వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే వారికి పూర్తిస్థాయి సహకారం అందించాలన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేపట్టబోయే ప్రాజెక్టులకు బ్యాంకులు మద్దతు తెలిపాలని, కొత్తకొత్త ప్రాజెక్టులతో వచ్చే వారికి సహకారం అందించాలని సూచించారు.

సమావేశంలో ముందుగా గత క్వార్టర్‌లో నిర్వహించిన సమావేశం తాలూక లక్ష్యాలను, ఫలితాలను విశ్లేషించారు. జూన్ క్వార్టర్‌లో చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులకు, బ్యాంకర్లకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. రుణాల నిమిత్తం ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిశీలించి చర్యలు చేపట్టాలన్నారు. అర్హత, అనర్హతల విషయంలో వీలైనంత త్వరగా సమాధానాలు ఇవ్వాలని బ్యాంకర్లను ఆదేశించారు. ప్రాథమిక రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న పథకాలకు అనుగుణంగా ఔత్సాహికులకు రుణ సదుపాయం కల్పించాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు, మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులను సులభంగా అందజేయాలని, తదుపరి వాటి ఆధారంగా రుణ సదుపాయం కల్పించాలని చెప్పారు. ఆర్‌బిఐ నిబంధనలు, వార్షిక రుణ ప్రణాళికకు అనుగుణంగా అధికారులు, బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మండలానికి ముగ్గురు చొప్పున లబ్ధిదారులను గుర్తించి అగ్రి క్లీనిక్స్ అండ్ అగ్రి బిజినెస్ సెంటర్ల ద్వారా ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలన్నారు. నాబార్డు సాయంతో రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రాల కార్యకలాపాలను పెంచాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అధికారులకు చెప్పారు. ఎల్‌డిఎం శ్రీనివాసరావు, ఆర్‌బిఐ ప్రతినిధులు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం

ప్రజాశక్తి-ఉక్కునగరం : తొలగించిన విశాఖ ఉక్కు నిర్వాసిత కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవడంతోపాటు ఇతర సమస్యలను రెండు మూడురోజుల్లో పరిష్కరించకుంటే ఉద్యమం తప్పదని ఉక్కు నిర్వాసితులు హెచ్చరించారు. బుధవారం నెహ్రూ పార్కు వద్ద ఉక్కు యాజమాన్యం నిర్దయ, నిర్లక్ష్యంగా తొలగించిన 250 మంది కాంట్రాక్టు కార్మికులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా నిర్వాసిత సంఘం నాయకుడు ఉమ్మడి అప్పారావు మాట్లాడుతూ, స్టీల్ ప్లాంట్ కోసం భూమి, ఆస్తులను సర్వం కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగం ఇవ్వాల్సిన చోట, కాంట్రాక్టు కార్మికునిగా పనికల్పించిన యాజమాన్యం, ఇపుడు ఆ ఉద్యోగాన్ని పీకేసి రోడ్డున పడేయడం దుర్మార్గమన్నారు. ఐదు నెలలుగా తొలగించిన కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలు అలమటిస్తూ, ఆకలి బాధలతో నిరసన వ్యక్తం చేసినా,స్టీల్ యాజమాన్యం మొండిగా వ్యవహరించడం తగదన్నారు. దీనిపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. కొందరు బాధిత నిర్వాసితులు విజయవాడ వెళ్లి సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసి తమ ఆవేదనను విన్నవించారన్నారు. ప్రభుత్వం స్పందించి, ఉక్కు యాజమాన్యంతో సంప్రదించి, తొలగించిన కాంట్రాక్టు కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలని కోరారు.. కొత్త డైరెక్టర్ పర్సనల్ వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిన నేపథ్యంలో ఒకటి రెండు రోజుల్లో తగు చర్యలు చేపట్టకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే ఢిల్లీ వెళ్లిపార్లమెంట్ వద్ద పెద్దఎత్తున నిరసన చేపట్టాలని నిర్ణయించారు. సమావేశంలో డిపి యూనియన్ అధ్యక్షులు పితాని భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి ఉమ్మడి అప్పారావు, వైస్ ప్రెసిడెంట్ నడిగట్ల ప్రసాద్. కోన రమణ,. కెతా గణేష్, రవి. రాంబాబు, కిరణ్, రమణ, సింహాచలం పాల్గొన్నారు.

జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యర్థాల తొలగింపు

మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-గోపాలపట్నం : జివిఎంసి 89వ వార్డు కొత్తపాలెం చెరువు గట్టు ప్రాంతంలో మందుబాబులు తాగి వదిలేసిన మద్యం సీసాలు, గాజుపెంకులు, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్తాచెదారాన్ని బుధవారం జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొలగించారు. మందుబాబులు, ఆకతాయిల చర్యలతో చెరువు, కాలువల గట్లునిండా గాజుపెంకులు, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి, అధ్వానంగా తయారవ్వడం తోపాటు పారిశుధ్యం క్షీణించే పరిస్థితులు నెలకొన్నాయి. అంతేకాక గాజుపెంకుల వల్ల అటుగా ఎవరూ వెళ్లలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యం జెడి ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ముళ్ళపొదలు, చెరువులో తాగి పడేసిన వందలాది మందు సీసాలను, భారీగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేశారు. ఈ ప్రాంతంపై పోలీసులు దృష్టి పెట్టి, మందుబాబులు, ఆకతాయిల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు, 89వ వార్డు జివిఎంసి శానిటరీ, హెల్త్ సిబ్బంది, జెడి ఫౌండేషన్ సభ్యులు చెత్తను ఏరేసి, తరలించారు.

'గీతం'లో న్యూరో మాడ్యులేషన్ సెంటర్

న్యూరో మాడ్యులేషన్ సెంటర్ ప్రారంభంలో గీతం ప్రతినిధులు

ప్రజాశక్తి-మధురవాడ : మానసిక సమస్యలకు మందులను ఉపయోగించకుండా చికిత్సను అందించే విధంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) సైకియాట్రిక్ విభాగంలో బుధవారం న్యూరోమాడ్యులేషన్ సెంటర్‌ను జిమ్సర్ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిమ్సర్ సైకియాట్రి విభాగం ఆధ్వర్యంలో రోగులకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడానికి న్యూరోమాడ్యులేషన్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. నేటి తరం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా మానసిక ఆరోగ్యం ఉందని, వాటిని నివారించవలసిన బాధ్యత డాక్టర్లదే నన్నారు. మానసిక సమస్యలకు, మత్తు పదార్థాల అలవాటును తప్పించడానికి మేజర్ డిప్రెసివ్ డిజార్డర్(ఎండిడి), ఒబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఒసిడి) వంటి సమస్యలకు ఈ న్యూరో మాడ్యులేషన్ సెంటర్ ద్వారా మానసిక రుగ్మతలు నిర్ధారణ, కౌన్సిలింగ్, ఆధునిక చికిత్సలు ద్వారా రోగులకు మంచి ఆరోగ్యం అందించ వచ్చన్నారు. సమాజంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో ఈ కొత్త విభాగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మానసిక సమస్యలకు త్వరితగతిని చికిత్స అందించడంతో పాటు నిద్రలేమి, మానసిక ఒత్తిడులను తగ్గించడం ఈ కేంద్రం ప్రత్యేకత అన్నారు. కార్యక్రమంలో జిమ్సర్ సైకియాట్రి విభాగం డాక్టర్ ఎన్.శ్రీకృష్ణ, జిమ్సర్ ఆపరేషన్స్ హెడ్ డాక్టర్ బి.కార్తిక్, సైకియాట్రి విభాగం డాక్టర్లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వి.నివేదిత, డాక్టర్ అభిలాష్, డాక్టర్ రమ్య స్పందన, సీనియర్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

సింహాద్రి అప్పన్న సన్నిధిలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

న్యాయమూర్తిని సత్కరిస్తున్న ఆలయ అధికారులు

ప్రజాశక్తి- వేపగుంట : సింహాద్రి అప్పన్నను కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. శ్రీసుధ తమ కుటుంబ సభ్యులతో బుధవారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ పర్యవేక్షణాధికారి బి.సత్యశ్రీనివాస్ పర్యవేక్షణలో ఆలయఅర్చకులు వేద పండితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. కప్ప స్తంభం ఆలింగనం, బేడామండల ప్రదక్షిణ, అంతరాలయ దర్శనం చేశారు. అనంతరం ఆలయ ఇఇ కె. తిరుమలేశ్వరరావు స్వామి శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదాలను అందజేశారు.

పిహెచ్‌సి సందర్శనలో డిఎంహెచ్‌ఒ

సూచనలు చేస్తున్న డిఎంహెచ్‌ఒ డాక్టర్ జగదీశ్వరరావు

ప్రజాశక్తి- సీతమ్మధార : నగరంలోని గాజువాక, కణితి, పెదగంట్యాడ, ఆనందపురం, ఆర్.తాళ్లవలస మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా అభ ఐడి రిజిస్ట్రేషన్ పరిశీలించి ఎన్‌ఎంఎల సేవలను సమీక్షించారు. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా స్పెషలిస్ట్ వైద్యసేవలు, గర్భిణులు సేవలు, మహిళలకు కేన్సర్, ఎస్‌సిడి 4.0 స్క్రీనింగ్, ల్యాబ్ టెస్టులు, టిబి, సికిల్‌సెల్ ఎనీమియా, పిఎంజెవై పోషణ తదితర అంశాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. మహిళలకు ప్రత్యేక వైద్యశిబిరాలను నిర్వహించి మాతశిశ, గర్భిణుల సేవలు, అభ ఐడి గుర్తింపు, ఇహెచ్‌ఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, జిఎస్‌టి 2.0తో ఆర్థిక ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని వైద్యులకు సర్క్యులర్ జారీ చేశామన్నారు.

వైద్యులు సమ్మెలో పాల్గొంటే చర్యలు

పిహెచ్‌సిల వైద్యులెవరూ సమ్మెలో పాల్గొనరాదని, అతిక్రమిస్తే సిసిఎ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు హెచ్చరించారు. పిహెచ్‌సిల వైద్యులకు ఎటువంటి సెలవులు, పర్మిషన్లు ఇవ్వబోమన్నారు. జిల్లాలో 24మంది పిహెచ్‌సిల వైద్యులకు గాను 14మంది విధుల్లో ఉన్నారని, ఇద్దరు మెటర్నిటీ సెలవుల్లో ఉండగా, ఒక పోస్టు ఖాళీగా ఉందని, మిగతా ఏడుగురు వైద్యులు మాత్రం సమ్మెలో పాల్గొన్నారన్నారు. సమ్మెలో ఉన్న వైద్యులస్థానే వేరేవారిని నియమించి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామన్నారు.

ఆటో డ్రైవర్లకు నిత్యావసరాలు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక శ్రీ షిర్డీసాయి ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో 56 మంది ఆటోడ్రైవర్లకు ఒక్కొక్కరికి 25 కిలోలు చొప్పున బియ్యం, నిత్యావసర సరుకులు బుధవారం పంపిణీ చేశారు. సంబంధిత ఆటో స్టాండ్ కార్మికులు ఉమ్మడిగా సమీకరించుకున్న నిధులతో విజయ దశమి సందర్భంగా వీటిని అందజేశారు.ఆటో స్టాండ్ అధ్యక్షులు పల్లా పెంటరాజు, ఉపాధ్యక్షులు నమ్మినాయుడు, ప్రధాన కార్యదర్శి పల్లా రమణ, కోశాధికారి నమ్మి శ్రీను పాల్గొన్నారు

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం తాటితూరు గ్రామంలోని శాలివాహన యువజన సంఘం ఆధ్వర్యంలోదేవీ శరన్నవరాత్రి సందర్భంగా బుధవారం ఉత్సాహంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు తాటిపూడి రమణ, ఉపాధ్యక్షులు కొండలరావు, ప్రధాన కార్యదర్శి త్రినాథ్, కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు

వైభవంగా అమ్మవార్ల తిరువీధి

ప్రజాశక్తి- వేపగుంట: సింహాచలం వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం అమ్మవార్ల తిరువీధి వేడుకగా జరిగింది.అర్చకులు చతుర్భుజ తాయార్, స్వర్ణలక్ష్మీ అమ్మవార్లను శోభాయమానంగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చి, ఆలయ బేడామండపంలో తిరువీధి వేడక నిర్వహించారు

వైభవంగా సింహాద్రి అప్పన్న నిత్య కల్యాణం

ప్రజాశక్తి- వేపగుంట : సింహాద్రి అప్పన్న ఆర్జిత సేవల్లో భాగంగా బుధవారం స్వామి నిత్య కల్యాణం వైభవంగా జరిగింది. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేసిన అర్చక స్వాములు మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియ, ఇతర కల్యాణతంతును కమనీయంగా జరిపించారు. వేడుకలో పాల్గొన్న భక్తులకు వేదాశీర్వచనాలు, స్వామి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. అనంతరం అంతరాలయ దర్శనం కల్పించారు.

పిడుగుపాటుకు విద్యార్థిని మృతి

ప్రజాశక్తి -అనంతగిరి: ఉరుములతో కూడిన భారీ వర్షం పిడుగుపాటుకు సెల్ ఫోన్ మాట్లాడుతున్న విద్యార్థిని మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్దబిడ్డ పంచాయతీ చెరకుమడతలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బడ్నాయిన. కీర్తి (16) మంగళవారం సాయంత్రం ఇంటిలో సెల్ ఫోన్ మాట్లాడుతుంది. గ్రామానికి సమీపం అటవీ ప్రాంతంలో పిడుగు పడటంతో ఇంటిలోనే కుప్పకూలి మృతి చెందింది. 108 అంబులెన్స్ సిబ్బంది పరీక్షలు మృతి చెందినట్లు తెలిపారు.

ఆర్థికాభివృద్ధి లక్ష్యం కావాలి

ముఖాముఖిలో మాట్లాడుతున్న సెర్ప్ సిఇఒ కరుణ

ప్రజాశక్తి-ఆనందపురం: శ్రీనిధి సామాజిక పెట్టుబడి, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని స్వయంశక్తి సంఘాల మహిళలు ఆర్థికస్వావలంభన, అభివృద్ధి సాధించాలని సెర్ప్ సిఇఒ బి.కరుణ సూచించారు. బుధవారం మండలంలోని గుడివాడ గ్రామంలో సీతారామాంజనేయ గ్రామైక్య సంఘం అధ్యక్షులు చిన్నతల్లి అధ్యక్షతన స్వయం సహాయక సంఘాలు, గ్రామైక్య సంఘాల సభ్యులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సూక్ష్మరుణ ప్రణాళికల వివరాలను సేకరించారు. ఏ నెలలో ఎంత రుణం అవసరమో, దానిని ఎలా పొందవచ్చో సభ్యులకు వివరించారు. ఎస్ఇఆర్‌పి ద్వారా సభ్యుల డబ్బులు, లావాదేవీలు, పొదుపు సంఘాల రుణాలు యాప్‌ద్వారా నిర్వహించే విధానాలను పరిశీలించారు. సభలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. లక్ష్మీపతి, వేములవలస ఎపిజివిబి బ్రాంచ్ మేనేజర్, డిపిఎం వైదేహి, వివిధ మండలాల ఎపిఎంలు, సిసిలు,విఒఎలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు మిఠాయిలు

మిఠాయిలు అందజేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

ప్రజాశక్తి -ములగాడ : దసరా సందర్భంగా జివిఎంసి 58వ వార్డు ప్రజారోగ్యవిభాగంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులతో పాటు 40, 58, 59, 60, 61, 62, 63వ వార్డుల మలేరియా కార్మికులకు శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ కోరాడ. శ్రీనివాసరావు సహకారంతో స్టీల్ క్యాన్‌లు, మిఠాయిలను అందజేశారు.మలేరియా శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.రవికుమార్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ శీరం ఉమామహేశ్వరి, సెక్రటరీ పోతాబత్తుల శ్రీనివాసరావు మలేరియా, శానిటేషన్ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు

రోగులకు ఐటిబిపి వైద్యసేవలు

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ సాయిభారతి

ప్రజాశక్తి ఆనందపురం: మండలంలోని జగన్నాధపురం గ్రామంలో పందలపాకలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి), 56వ బెటాలియన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఐటిబిపి వైద్యురాలు డాక్టర్. సాయి భారతి పర్యవేక్షణలో రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు రోగులకు ఆరోగ్య సూచనలు చేశారు.కార్యక్రమంలో ఫార్మసిస్ట్ ప్రశాంత్ ధార, గణపతి పాల్గొన్నారు.

అదాని సిమెంట్ అనుమతులు, ప్రజాభిప్రాయ సేకరణ

తక్షణమే నిలిపేయాలి

జిల్లా కలెక్టర్, పర్యావరణ ఇంజినీర్‌కు సిపిఎం వినతులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పెదగంట్యాడ మండలంలో అదాని గ్రూపులో భాగమైన అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ కంపెనీ గ్రైండింగ్ అండ్ ప్యాకింగ్ యూనిట్‌కు అనుమతులు, ప్రజాభిప్రాయ సేకరణ నిలిపివేయాలని కోరుతూ మాధవధారలోని ఎపి కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజినీర్ కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు నాయకత్వంలో బుధవారం నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఒ.అప్పారావు, ఎస్.శ్రావణ్ వినతిపత్రం అందించారు. అనంతరం విశాఖ కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్‌కు వినతిపత్రాన్ని మెయిల్ ద్వారా పంపారు. జనావాసాల మధ్య ఫ్యాక్టరీ ఏర్పాటును సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. సిమెంట్ ప్రాజెక్టు ముసాయిదా ఇఐఎ రిపోర్టు, దాని కార్యనిర్వాహక సారాంశం పేరుతో విడుదల చేసిన నివేదిక ప్రకారం..... ' ఈ ప్రాజెక్టు పరిధిలో 8 భూగర్భ, 5 ఉపరితల జలాలున్నాయి. నడుపూరు, నరవ రిజర్వు ఫారెస్టులలో పలు రకాల జంతుజాతులు, చెట్లు, సంప్రదాయ పొదలు, మూలికలు, వృక్షసంపదలున్నాయి. రోడ్డు రవాణా సాంద్రత పెరగడం, రసాయనాలు, ఇంధనాలు, తయారైన ఉత్పత్తి రవాణా వల్ల వాతావరణం, గాలి నాణ్యత చెడిపోతుంది. ఈ పరిశ్రమ నిర్మాణం, ఉత్పత్తి క్రమంలో భారీ వాహనాలు, వేగం పెరిగి రోడ్డు ప్రమాదాలు పెరిగే అవకాశముంది. నిర్మాణం, ఆపరేషన్ సమయంలో మిల్లుల శబ్ధం, వాహనాల ట్రాఫిక్, మిక్సర్లు, క్రేన్లు, జనరేటర్లు, పంపులు, కంప్రెషర్లు, వైబ్రేటర్లు పరిసరాల్లో శబ్ధం పెంచుతాయి. అధిక ధ్వని పెరిగి నివాస, విద్య, ఆరోగ్య పరిరక్షణ ప్రాంతాలకు అంతరాయం కలిగిస్తుంది' అని పేర్కొంటూనే వీటిని అదుపుచేసే చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారని, ఈ నివేదికలో పలు విశ్వనీయతలేని, మోసపూరిత అంశాలున్నాయని తెలిపారు.

ఇఐఎ నివేదికలు కాగితాలకే పరిమితమవుతాయి తప్ప ఆచరణలో అమలు జరగదని అదాని గంగవరం పోర్టు యాజమాన్యం నిరూపించిందని పేర్కొన్నారు. ఈ పోర్టు నుండి విడుదలవుతున్న రసాయనాలు, బొగ్గు, దుమ్ము, ధూళితో కూడిన కాలుష్యం వల్ల గంగవరం, పెదగంట్యాడ మొదలు గాజువాక అసెంబ్లీ నియోజక వర్గం, సింధియా నుండి జింక్ గేటు వరకు గల విశాఖ వెస్ట్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 10లక్షల మంది ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. వీరి గృహాల్లోకి, శరీరంలోకి కాలుష్యం చేరుతోందని పేర్కొన్నారు. ఈ కాలుష్య నివారణకు అదాని గంగవరం యాజమాన్యం, కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా అధికారి యంత్రాంగం, ప్రభుత్వం ఎటువంటి చర్యలూ చేపట్టడంలేదని తెలిపారు. దీనికి తోడు ఈ సిమెంట్ పరిశ్రమ ఏర్పడితే గాలి, నీరు, పర్యావరణం, భూగర్భ జలాలు కలుషితమవుతాయని, ఈ ప్రాంతాల ప్రజలు వలస పోవాల్సివస్తుందని, లేదా తీవ్ర వ్యాధులతో జీవచ్ఛ వాల్లా బతకాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వివరించారు.

ఈ ప్రాంతంలో నూతన పరిశ్రమ ఏర్పడితే వేలాది మందికి ఉపాధి లభించాలి, ప్రాంతం, ప్రజలు అభివృద్ధి కావాలి, పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యాలకు రక్షణ ఉండాలి, కానీ ఇఐఎ నివేదిక ప్రకారం ఈ కంపెనీ ఉత్పత్తిలో కేవలం 260 మందికి మాత్రమే ఉపాధి లభిస్తుందని తెలిపారు.

పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యాలకు హాని పొంచి ఉందని పేర్కొన్నారు. అదాని సంస్థ కోసం 10లక్షల మంది ప్రజల ఆరోగ్యాలను ఫణంగా పెట్టడం ప్రభుత్వానికి తగని పని అని పేర్కొన్నారు. ఈ సిమెంట్ కంపెనీ ఏర్పాటుకు వినియోగించే 8 హెక్టార్ల భూమి గంగవరం పోర్టు ఆధీనంలోనిదని నివేదికలో పేర్కొన్నారని, ఈ భూముల్లో కాలుష్యకారక సిమెంట్ కంపెనీ ఏర్పాటుకు అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఈ ప్రాంతాల ప్రజలకు, పర్యావరణానికి హానిచేసే సిమెంట్ యూనిట్‌కు అనుమతులు ఇవ్వరాదని, ఈ నెల 8వ తేదీన పెదగంట్యాడ తహశీల్దార్ ఆఫీస్ వద్ద నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అనుమతులు రద్దు చేయాలి: ఐద్వా

వినతిపత్రం అందజేస్తున్న ఐద్వా నేతలు

గాజువాక : పెదగంట్యాడలో అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతులు రద్దు చేయాలని ఐద్వా నేతలు ఎం.శ్రీదేవి, స్టీల్ ప్లాంట్ ఐద్వా జోన్ కార్యదర్శి వేణుకోరారు. బుధవారం కాలుష్య నియంత్రణ అధికారికి, పెదగంట్యాడ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే గాజువాక ప్రాంతం కాలుష్యకారకమౌతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అనుమతులు రద్దు చేసి, ప్రజలు ప్రాణాలు కాపాడాలని కోరారు.

8న ప్రజాభిప్రాయ సేకరణ వ్యతిరేకిద్దాం

పోస్టర్ ఆవిష్కరణలో సిపిఎం నేత రాంబాబు, తదితరులు

ప్రజాశక్తి -గాజువాక : పెదగంట్యాడలో ప్రజలకు హాని చేసే ఆదానీ సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులు తక్షణమే రద్దు చేయాలని సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం రాంబాబు డిమాండ్ చేశారు. ఈనెల 8న ప్రజాభిప్రాయసేకరణను అడ్డు కోవాలని పిలుపునిచ్చారు. బుధవారం గాజువాక సిపిఎం కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు పెదగంట్యాడ లో సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే 14 గ్రామాలు ఖాళీ చేయడంతోపాటు, 10 లక్షల మంది ప్రజల ఆరోగ్యాలకు ముప్పు తప్పదని ఆవేదన వ్యం చేశారు. ఇప్పటికే గంగవరం పోర్టు కాలుష్యంతో సతమత మౌతున్న గాజువాక ప్రాంత ప్రజలకు, అదానీ సిమెంట్‌తో మరిన్ని ఇక్కట్లు తప్పని వాపోయారు. సిపిఎం నాయకులు ఎన్ రామారావు మాట్లాడుతూ, జనావాసాల మధ్య, చేరువలో సిమెంట్ ఏర్పాటు ఎంతమాత్రం శ్రేయస్కరం కాదని, ఊపిరితిత్తులు, గుండె సంబంధిత వ్యాధులతోపాటు ప్రజలు కేన్సర్ బారిన పడే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు నమ్మి రమణ, ఎల్ బంగారు నాయుడు, ఏ లోకేశ్వరరావు, డి రమణ, ఆర్టీసీ కుమారు, కెవి రమణ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన, వినతి

విశాఖ కలెక్టరేట్ : విశాఖలో అదాని గ్రూపునకు చెందిన అంబుజా సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటును రద్దుచేయాలని, ప్రజాభిప్రాయ సేకరణను నిలిపివేయాలని ఎపి ప్రజా సంఘాల జెఎసి అధ్యక్షులు జెటి రామారావు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి, కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుజరాత్, హర్యానా, తెలంగాణలో అదాని గ్రూపు సిమెంట్ పరిశ్రమలు మూతపడుతున్నా, ఎపిలో మాత్రం పోలీస్ పహారాలో జనావాసాల మధ్య ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్నించారు? రైతులు మత్స్యకారులు అనాడు గంగవరం పోర్టు కోసం భూములు ఇచ్చారే తప్ప సిమెంట్ పరిశ్రమ కోసం కాదని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు కె.రామచంద్ర మూర్తి, ఆర్.తాతారావు, బి.నీలకంఠం, ఎస్.జగదీష్, వడ్డాది శివ, జి.సుమతి, బి.రాంబాబు, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు రైతుబజారు ప్రారంభం

రైతుబజారు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, జెసి మయూర్ అశోక్

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ, చినగదిలి, ముడసర్లోవ, పాత డెయిరీ ఫారం పరిసర ప్రాంత వాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతు బజార్ ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చింది. తోటగరువులో రూ. 80 లక్షల వ్యయంతో 3000 చదరపు గజాలు విస్తీర్ణంలో నిర్మించిన రైతు బజారును బుధవారం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఇన్నాళ్లుగా తాజా కూరగాయల కోసం ఈ ప్రాంతవాసులు సీతమ్మధార,ఎంవిపి కాలనీ రైతుబజారుకు రెండు బస్సులు మారి వెళ్లాల్సి వచ్చేదని, లేకుంటే స్థానికంగా అందుబాటులో ఉండే కాయగూరలను అధిక ధరలకు కొనాల్సి వచ్చేదని వాపోయారు. రైతు బజారు ఏర్పాటుచేయాలని ఎన్నో ఏళ్లుగా వేడుకోగా, నత్తనడకన నిర్మాణం సాగినా, పూర్తయిన తర్వాత ప్రారంభోత్సవానికి ఎదురుచూపులు తప్పలేదు. ఎట్టకేలకు ప్రారంభించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తోటగరువు రైతుబజారులో 43 స్టాల్స్, ఒక ట్రైబుల్ రెస్ట్ రూమ్, 250 లీటర్లు సామర్థ్యం కలిగిన ఆర్ఒ ప్లాంట్ వంటి సౌకర్యాలు ఉన్నాయని ఎస్టేటు అధికారి నాయుడు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ పాల్ కిరణ్, ఎఇఇ వెంకట్రావు, 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, టిడిపి నాయకులు బుడుమూరు గోవింద్, గాడి సత్యం, ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి పోలరావు , ఏడువాక సన్యాసిరావు, మద్దిల రాజేష్ , గాడు అప్పలనాయుడు, ముగడ రాజారావు, రాగతి అచ్యుతరావు, పొత్రకండ ధర్మారావు, మజ్జి రమణి, యల్లమిల్లి సురేష్, బాలస్వామి, రేఖా జ్యోతి పాల్గొన్నారు

కామాకుల విగ్రహావిష్కరణ

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని

ప్రజాశక్తి- వేపగుంట : జివిఎంసి 52వ వార్డు మర్రిపాలెం ఉడా లేఅవుట్ రజక వీధిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు.కామాకుల నాగేశ్వరరావు జయంతిని స్థానిక రజకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు విగ్రహాన్ని ఆయన కుటుంబసభ్యులతో కలిసి స్థానిక కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, నాగేశ్వరరావును ఎపుడూ రాజకీయ ప్రత్యర్థిగా కాకుండా మంచి మిత్రుడిగానే భావించానన్నారు. కూటమి ప్రభుత్వం ఆయనకు కనీస గౌరవించలేదన్నారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, రజకులు పాల్గొన్నారు.

స్టాంపులు, నాణేలు, కరెన్సీ సేకరణలో మేటి రాజాజీ

- గాంధీజీపై విడుదల చేసిన వాటిని కూడా సేకరణ
- విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఎగ్జిబిషన్ల ఏర్పాటు

మద్దుల రాజాజీ

గాంధీ 150 జయంతికి ఇంగ్లాడ్ విడుదల చేసిన కాయిన్

గాంధీజీ చిత్రంతో విడుదల చేసిన నాణేలు

ప్రజాశక్తి-అనకాపల్లి

సమాజంలో ప్రజలను చైతన్యం చేసేందుకు ఒక్కొక్కరు ఒక్కో పంథా అనుసరిస్తుంటారు. ఒకరు పర్యావరణ పరిరక్షణ కోసం, మరికొందరు చట్టాలపై అవగాహన కల్పించడం, సామాజిక సేవలో, ఆధ్యాత్మిక సేవలో ఇలా ఒక్కొక్కరు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటారు. అనకాపల్లికి చెందిన మద్దుల రాజాజీ సుమారు 15 సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్న వివిధ రకాల స్టాంపులు, నాణేలు, ఆయా దేశాల కరెన్సీ వివిధ డినామినేషన్స్లో ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సేకరిస్తున్నారు. వీటిని విద్యార్థుల అవగాహన కోసం పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో ప్రదర్శించి ఆకట్టుకుంటున్నారు.

అక్టోబర్ 2 మహాత్మా గాంధీ 156 జయంతి సందర్భంగా గాంధీజీపై వివిధ రకాల స్టాంపులు, నాణేలు, కరెన్సీ సేకరించారు. ఇండియాలో ఇంతవరకు విడుదల చేసిన స్టాంపుల్లో 70 శాతం ఆయన వద్ద ఉన్నాయి. అలాగే గాంధీజీపై 1969లో ప్రత్యేకంగా విడుదల చేసిన రూపాయి, రెండు రూపాయలు, ఐదు రూపాయలు, పది రూపాయలు నోట్లతో పాటు భారత ప్రభుత్వం వివిధ సందర్భాల్లో గాంధీ ముఖచిత్రంతో విడుదల చేసిన కరెన్సీ నోట్లు కూడా ఉన్నాయి. 1974లో విడుదల చేసిన పది పైసల పోస్టు కార్డులు, 1942 క్విట్ ఇండియా నేపథ్యంలో విడుదల చేసిన స్టాంపులు ఉన్నాయి. గాంధీజీ దండి సత్యాగ్రహం చేపట్టి 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా 2005లో భారత ప్రభుత్వం విడుదల చేసిన ఐదు రూపాయల కాయిన్, 20 పైసలు, 50 పైసలు, రూపాయి, పది రూపాయల సిల్వర్ కాయిన్ ఉన్నాయి. గాంధీజీ 150వ జయంతి సందర్భంగా 2021లో 125 దేశాలు విడుదల చేసిన పోస్టల్ స్టాంపులు, లండన్ దేశంలో ఐదు పౌండ్లతో బ్రిలియంట్ అన్ సర్క్యులేటెడ్ కాయిన్, ఖాదీ సంస్థ వారు 2011లో వంద రూపాయలు స్టాంపు ఇలా గాంధీజీ ముఖచిత్రంతో విడుదల చేసిన స్టాంపులు, కాయిన్స్, కరెన్సీ సేకరించారు. రాష్ట్రస్థాయిలో విశాఖపట్నంలో 2022లో ఆంధ్రప్రదేశ్ ఫిలాటలిక్ ఎగ్జిబిషన్ పోటీల్లో ఆయనకు నోబుల్ ప్రైజ్ విన్నర్స్‌పై బ్రాంజ్ మెడల్ సాధించుకున్నారు. అనకాపల్లి చరిత్రలో ఇంతవరకు ఈ మెడల్ సాధించింది ఈయన ఒక్కరే.

ప్రపంచం మొత్తం మీద ప్రతి ఏటా జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు స్టాంపు, కాయిన్స్ చలామణిలో ఉన్నవి, చలామణిలో లేనివి విడుదల చేస్తుంటారు. రాజాజీ వీటిని విద్యార్థుల అవగాహన కోసం రాష్ట్రంలో పలు జిల్లాల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుంది.

క్విట్ ఇండియా ఉద్యమం స్టాంపు

విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

ముగిసిన జిల్లాస్థాయి హాకీ టోర్నమెంట్

ప్రజాశక్తి-యలమంచిలి : మూడు రోజులు పాటు జరిగిన అనకాపల్లి జిల్లాస్థాయి హాకీ దసరా టోర్నమెంట్ బుధవారం ముగిసింది. స్థానిక రాజీవ్ క్రీడా మైదానంలో జరిగిన టోర్నమెంట్‌లో ధ్యాన్‌చంద్ క్లబ్ విజేతగా నిలిచింది. రన్నర్‌గా మన్‌ప్రీత్ క్లబ్ నిలిచింది. వీరికి జనసేన పట్టణ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ బి.శివను సీనియర్ నేత పిట్టా శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ కె.నరేష్, జివి రెడ్డి, డి మహేష్, దుర్గారావు పాల్గొన్నారు.

ప్రత్యేక వాహన తనిఖీలు

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ డిఎస్‌పి విష్ణు స్వరూప్ ఆధ్వర్యంలో, సిఐ ఆర్.మల్లికార్జునరావు సిబ్బందితో కలిసి లంకెలపాలెం బ్రిడ్జి వద్ద మంగళవారం రాత్రి ప్రత్యేక ట్రాఫిక్ ఎండ్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఓవర్‌లోడెడ్ వాహనాలు, రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలను గుర్తించి సంబంధిత వాహనదారులపై జరిమానాలు విధించారు.

గడ్డివాము దగ్ధం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లి గ్రామానికి చెందిన రొంగలి సన్యాసమ్మ గడ్డివాము మంగళవారం రాత్రి దగ్ధమైంది. బాధితురాలు తెలిపిన వివరాలు ప్రకారం... బంగారమ్మపాలెం గ్రామానికి వెళ్లే మార్గంలో తారు రోడ్డుకి అనుకుని సన్యాసమ్మ కళ్లం ఉంది. పాడి పశువుల మేత కోసం సుమారు రూ.40 వేలు విలువ చేసే 11 ట్రాక్టర్ల వరి గడ్డిని కొనుగోలు చేసి కళ్లంలో గడ్డిమేటు (గడ్డివాము) వేశారు. కళ్లం నుంచి ఇంటికి వెళ్లిన తరువాత తమపై గిట్టనివారే తమ గడ్డివాముకి నిప్పు పెట్టి ఉంటారని ఆమె ఆరోపించారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

ఉద్యోగ విరమణ చేసిన పోలీసులకు ఘన వీడ్కోలు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగానికి చెందిన ఏఆర్‌ఎస్‌ఐ వారాడ దామోదరరావు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ యరాబాటి ఆనందరావు పదవీ విరమణ సందర్భంగా, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తరపున బుధవారం ఘన సన్మానం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, అధికారులు, సహచరులు పాల్గొని వీరిరువురి సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఏఓ సిహెచ్.తిలక్ బాబు, సిఐ లక్ష్మీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ అప్పలరాజు, పోలీసు అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఈవిటీజింగ్‌పై యువకులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-కశింకోట : అనకాపల్లి డిఎస్‌పి ఎం.శ్రావణి పర్యవేక్షణలో అనకాపల్లి సబ్ డివిజన్ శక్తి బృందం ఆధ్వర్యంలో కశింకోట జాతీయ రహదారిపై ఈవ్‌టీజర్లకు కౌన్సెలింగ్ బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి టీమ్ ఇన్‌చార్జ్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ మహిళల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, నిరంతర గస్తీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

వృద్ధులు మంచి ఆహారం తీసుకోవాలి

ప్రజాశక్తి- కశింకోట : వృద్ధులు మంచి ఆహారం తీసుకోవాలని అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హైమావతి అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా బుధవారం ఆమె కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులందరు బాలెన్స్ డైట్ పాటించాలని, ప్రతిరోజూ హెల్త్ మానిటరింగ్ చేసుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి వయో వందన కార్డ్ 70 సంవత్సరాలు నిండిన వారు తీసుకోవాలన్నారు. కార్యక్రమం వైద్య సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ హైమావతి

ధర్నా చేస్తున్న పిహెచ్‌సి వైద్యులు

సమస్యలపై పిహెచ్‌సి వైద్యుల ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు తమ సమస్యల పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రి ఎదుట రెండో రోజు బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బి. కనక అప్పారావు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ పిజి కోటాను పునరుద్ధరించాలని, టైం బాండ్ ప్రమోషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే ఉద్యోగులకు బేసిక్ పే 50 శాతం ట్రైబల్ అలివెన్స్ మంజూరు చేయాలన్నారు. సమస్యల పరిష్కరించుకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో వినోద్, వెంకటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు యూనిఫాం అందజేత

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని ఎ.కోడూరు పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న పోలీస్ సిబ్బందికి కింతాడ పంచాయతీ పరిధి కూండ్రపువానిపాలెం గ్రామానికి చెందిన శ్రీరావలమ్మ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అధినేత కన్నూరు సూర్యనారాయణ బుధవారం పోలీస్ యూనిఫామ్ క్లాత్, స్వీట్ బాక్స్‌లను ఎస్ఐ లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణను ఎస్ఐ అభినందించారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

యూనిఫాం క్లాత్ అందజేస్తున్న సూర్యనారాయణ

ప్రత్యేక రేషన్ నిల్వ కేంద్రం ఏర్పాటుకు కృషి

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని చింతలపూడి పంచాయతీకి ప్రత్యేక రేషన్ నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యడానికి కృషి చేస్తామని తహసీల్దారు పి.లక్ష్మీ దేవి పేర్కొన్నారు. తమ పంచాయతీకి ప్రత్యేక రేషన్ డిపో మంజూరు చెయ్యాలంటూ సిపిఎం నేత డి.వెంకన్న ఆధ్వర్యాన చింతలపూడి పంచాయతీ గిరిజనులు సోమవారం ఆందోళన చేపట్టి తహసీల్దారుకు వినతి పత్రం అందజేసిన నేపథ్యంలో అధికారులు స్పందించారు. ఈ పంచాయతీని తహసీల్దారు సీఎస్టీ రవిబాబుతో కలిసి బుధవారం సందర్శించారు. అక్కడి గిరిజనులతో మాట్లాడారు. సుమారు10 కిలోమీటర్ల దూరంలో తామరబ్బ పంచాయతీలో ఉన్న రేషన్ డిపో నుంచి నిత్యావసర సరుకులు తెచ్చుకోడానికి గత కొన్ని సంవత్సరాల నుంచి తాము పడుతున్న ఇబ్బందుల్ని గిరిజనులు ఆమె ముందు ఏకరువు పెట్టారు. కొత్త రేషన్ డిపో మంజూరు చెయ్యాలంటే ప్రభుత్వం నుంచి అనుమతి రావలసి ఉంటుందని తహశీలారు తెలిపారు. ఈ లోగా చింతలపూడిలోని రైతు సేవా కేంద్రంలో స్టాకు పాయింటుని తాత్కాలికంగా ఏర్పాటు చెయ్యడానికి ఆర్డీఓ, డీఎస్ ద్వారా కలెక్టరు అనుమతి కోసం ప్రతిపాదనలు పంపిస్తామని తహసీల్దారు తెలిపారు. ఒక వేళ కలెక్టరు అనుమతి ఇస్తే సుమారు 400కు పైబడి రేషన్ కార్డు దారులు ఇక్కడే ప్రతీ నెలా రేషన్ తీసుకునే సౌకర్యం కలుగుతుందని చెప్పారు.

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తం

ప్రజాశక్తి-అనకాపల్లి : వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు రానున్న మూడురోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లాయంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. ప్రజలు వాతావరణ శాఖ సూచనలను పాటించాలని సూచించారు. విద్యుత్ శాఖ విద్యుత్ అంతరాయం ఏర్పడితే ఒకటి లేక రెండు గంటలలో పునరుద్ధరించాలన్నారు. రోడ్లపై చెట్లు పడిపోతే వాటిని వెంటనే తొలగించి రాకపోకలను పునరుద్ధరించాలని సూచించారు. వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖ అధికారులు పంటలు, పశువుల రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు రైతులకు అందించాలన్నారు.

ఎఎంసి కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-అనకాపల్లి : పట్టణంలోని ఎఎంసి కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఏఎంసి కాలనీని సందర్శించారు. గతంలో కాలనీ వాసి ఎస్.భానుచందర్, 83వ డివిజన్ కూటమి పార్టీ ఇంచార్జ్ లు బొద్దపు ప్రసాద్, మంగ ఈశ్వర్ ఆధ్వర్యంలో చేసిన విజ్ఞప్తి మేరకు అనకాపల్లి జోనల్ కమీషనర్ చక్రవర్తి, సచివాలయ సిబ్బందితో కలిసి కాలనీని సందర్శించి కాలనీ సమస్యలకు అక్కడికి అక్కడే పరిష్కరించారు. కాలనీలో గవర్నమెంట్ అపార్ట్మెంట్స్‌లో సెప్టిక్ ట్యాంకు, మంచినీటి కొళాయిల మరమ్మత్తుల నిమ్మిత్తం 10 లక్షల రూపాయలను మంజూరు చేశారు. కమ్యూనిటీ హాలు తొందరలోనే పనులు ప్రారంభించేలా జోనల్ కమిషనర్ చక్రవర్తికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు పిల్ల రాజు, బొమ్మల దేవి, పీలా నాగ శీను, ఆళ్ల రామచంద్రరావు, విల్లూరి హరి, ఎల్లంకి సత్తిబాబు, దాడి జగన్, అప్పికొండ గణేష్, పైలా గోపి, బర్నికాన రాము పాల్గొన్నారు.

ఎపి కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్‌గా బలిరెడ్డి

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని గాలి భీమవరం గ్రామానికి చెందిన జనసేన సీనియర్ నాయకులు బలిరెడ్డి అప్పారావు ఏపీ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు తనపై నమ్మకం ఉంచి డైరెక్టర్‌గా నియమించడంలో కృషి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పలువురు నేతలు, కార్యకర్తలు అప్పారావుకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

భూగర్భ జలాల పెంపునకు చర్యలు

3 నుండి మూడో విడత రీసర్వే ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో 3వ విడత రీసర్వే అక్టోబరు 3వ తేదీ నుండి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు రెండు విడతలు రీ సర్వే చేయడం జరిగిందన్నారు. మొదటి విడత 24 గ్రామాల్లో రీ సర్వే పూర్తి కాగా, రెండవ విడతలో 30 గ్రామాల్లో జరుగుతుందని చెప్పారు. మూడవ విడతలో అనకాపల్లి డివిజనులో 15 గ్రామాలు, నర్సీపట్నం డివిజనులో 15 గ్రామాలలో చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పట్టాభూముల సర్వే ప్రారంభించడం జరుగుతుందని, ఆయా భూ ఆసాములు, గ్రామస్తులు ఈ రీ సర్వే కార్యక్రమంలో పాల్గొని, రెవిన్యూ, సర్వే అధికారులకు సహకరించాలని కోరారు.

కాండ్రేగుల చందు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మునగపాక : రాష్ట్ర బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాండ్రేగుల చందు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కొండకర్ల ఇచ్ఛా ఫౌండేషన్ కార్యాలయంలో పిల్లల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చందు అభిమానులు పిల్లల చేత కేక్ కట్ చేయించి అందరికీ తినిపించారు. పిల్లలందరికీ పండ్లు, రొట్టెలు అందజేసి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డేడ కిరణ్, బండి శివ, గణపతి, ఆళ్ల లోకేష్, మహేష్, దాసు, మాధవరావు, మల్ల వంశీ, వెంకటేష్ గాంధీ, సురేష్, శ్రీను, శివ పాల్గొన్నారు.

డ్రోన్‌తో పురుగు మందుల పిచికారీ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : డ్రోన్ సహాయంతో పంట పొలాల్లో పురుగు మందులు పిచికారి చేస్తే సమయంతో పాటు డబ్బులు ఆదా అవుతాయని ఏవో భాస్కరరావు సూచించారు. శుక్రవారం తురకలపూడి, పెద్ద మదిన గ్రామాల్లో డ్రోన్ ద్వారా పురుగు మందులు పిచికారిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరాకు రూ.500తో 5 నిమిషాలలో డ్రోన్ ద్వారా 10 లీటర్ల మందును పిచికారి చేయవచ్చునని తెలిపారు.

వైసిపి డిజిటల్ బుక్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- సబ్బవరం : వైసిపి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని ఆరోపించారు. వైసిపి కార్యకర్తలు పడే కష్టాలను బాధలను ఈ డిజిటల్ బుక్‌లో పొందిపర్చాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గండి రవికుమార్, బోకం రామునాయుడు, కర్రి బాబు, వనం అచ్చునాయుడు, వడ్డాది అప్పలరాజు, బోని నాయుడు, బైలపూడి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్

అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశం

ప్రజాశక్తి- అనకాపల్లి : జిల్లాలో భూగర్భ జలమట్టాలు తక్కువగా గల 130 గ్రామాలలో నీటిమట్టం పెంపునకు కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ భూగర్భజలశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నీటిపారుదల, డ్వామా, భూగర్భజల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రిజర్వాయర్లు, మీడియం, మైనరు జలాశయాలలో ప్రస్తుత నీటిమట్టం, ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో, చెరువులు, కాలువలలో పూడికతీత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ భూగర్భ జలాలు పెంపునకు తగిన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పనులు పూర్తయిన చోట్ల ఫలితాలు కనిపించాలన్నారు. నీటిపారుదల, డ్వామా, భూగర్భజల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. చెరువులు, కాలువలలో పూడికతీత పనులను వ్యక్తిగతంగా తనిఖీచేసి నివేదిక సమర్పించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. జలాశయాలలో పూర్తిస్థాయి నిల్వసామర్థ్యం పాటించాలని, ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో నిరంతరం పర్యవేక్షణ చేయాలని కోరారు. జలాశయాలు, చెరువులు ఆక్రమణలకు గురికాకుండా రక్షణ కల్పించవలసిన బాధ్యత నీటిపారుదల శాఖ అధికారులదేనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎ.త్రినాథ్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు పూర్ణిమాదేవి, భూగర్భజలశాఖ అధికారి శోభ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్‌పి, జెసి తదితరులు

విగ్రహ నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు

అనకాపల్లి : దసరా నవరాత్రి ఉత్సవాలు పూర్తయిన నేపథ్యంలో జిల్లాలో అమ్మవారి విగ్రహ నిమజ్జనాలు ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో బుధవారం ఎస్‌పి తుహిన్ సిన్హా, జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవిలతో కలిసి పోలీసు, రెవిన్యూ, గ్రామపంచాయతీ, మత్స్యశాఖ, మండల అధికారులతో జిల్లా కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ తీరప్రాంత మండల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనం ప్రదేశాలలో పారిశుధ్య సిబ్బందిని నియమించాలన్నారు. గజఈతగాళ్లను, బోట్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎస్‌పి తుహిన్ సిన్హా మాట్లాడుతూ అక్టోబరు 2న గాంధీజయంతి సందర్భంగా జిల్లాలోని అన్ని మద్యం దుకాణాలు మూసివేయడం జరుగుతుందని, ఎటువంటి మద్యం అమ్మకాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, జిల్లా దేవాదాయశాఖ అధికారిణి సుధారాణి, తహశీల్దార్లు, ఎం.పి.డి.ఒ.లు, పోలీసు, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఫార్మా కార్మికులకు 20 శాతం బోనస్ చెల్లించాలి

ప్రజాశక్తి-పరవాడ : దసరా, దీపావళి పండగలు సందర్భంగా ఫార్మా కార్మికులందరికీ ఫార్మా పరిశ్రమలు 20 శాతం బోనస్ చెల్లించాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో గనిశెట్టి మాట్లాడుతూ బోనస్ అంటే కార్మికులకు బకాయి పడ్డ వేతనమని, యాజమాన్యాలు ఇష్ట ఇష్టాలను బట్టి చెల్లించేది కాదని స్పష్టం చేశారు. చట్ట ప్రకారం అక్టోబర్ నెల జీతంతో కలిపి కార్మికులకు 20 శాతం బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి బోనస్ సాధించుకున్నారని గుర్తు చేశారు. పోరాడితే అడిగితే తప్ప కొన్ని ఫార్మా పరిశ్రమలు బోనస్ చెల్లించడం లేదన్నారు. కార్మిక శాఖ అధికారులు బోనస్ చెల్లించిన యాజమాన్యాలను చట్ట ప్రకారం ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్ చేశారు. బోనస్ అమలయ్యే విధంగా కార్మిక శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు గొల్లవిల్లి చిట్టిబాబు, కె. అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నేత గనిశెట్టి సత్యనారాయణ

జిఎస్‌టి సంస్కరణలు పేద మధ్య తరగతికి మేలు : కలెక్టర్

ప్రజాశక్తి-అనకాపల్లి : జిఎస్టి సంస్కరణలు పేద, మధ్య తరగతి వారికి ఆర్థికంగా ఎంతో వెసులుబాటును కల్పిస్తున్నాయని జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ అన్నారు. జివిఎంసి అనకాపల్లి జోన్ పరిధిలో 84వ వార్డు ఎస్‌బిఐ కాలనీలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్స్‌పై అవగాహన, ప్రచార కార్యక్రమంలో జిల్లా కలెక్టరు, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, డిఆర్‌డిఎ ప్రాజెక్టు అధికారి శచీదేవి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాగజగదీష్

కలెక్టర్‌కు నాగజగదీష్ దసరా శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అనకాపల్లి : టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగ జగదీశ్వరరావు బుధవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కలుసుకుని స్వీట్ ప్యాకెట్ అందించి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనకాపల్లి జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు బడుగు బలహీనవర్గాలకు, హరిజన గిరిజన ప్రజలందరికీ మంచి జరిగే విధంగా మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

జిల్లా ప్రజలకు కలెక్టర్ దసరా శుభాకాంక్షలు

అనకాపల్లి : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ బుధవారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాలు, ఆలోచనల్లోనూ మార్పు రావాలని జిల్లా ప్రజలకు మంచి చేకూర్చాలని ఆమె ఆకాంక్షించారు.

IN THE HON'BLE COURT OF
THE PRINCIPAL CIVIL JUDGE
(JUNIOR DIVISION)
AT: YELAMANCHILI
O.S. 282/2024

Between:
Sri Eyyapu Devullu @ Demudu & another ... Plaintiffs
And:
Koruprolu Sanjeeva Rao & 6 others ... Defendants

SUMMONS

To,
D-4: PALLI VENKATA RAO,
S/o. Bhogi Raju, Hindu,
aged 48 years,
R/at Doppalli Village and Panchayat,
Atchutapuram Mandal,
Anakapalli District.

Please take notice that the above named plaintiffs has instituted the above suit against you and the above matter stands posted to **22-10-2025** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **22-10-2025** at **10:30 A.M** in the above Hon'ble Court, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
GOLAGANA APPA RAO
Advocate, Visakhapatnam.
Cell: 94901 32232.

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

పెన్షన్లు అందిస్తున్న టిడిపి నేత సూర్యనారాయణ తదితరులు

ప్రజాశక్తి-అనకాపల్లి : జివిఎంసి అనకాపల్లి జోన్ పరిధి 84వ వార్డు ఎస్‌బిఐ కాలనీలో బుధవారం ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ శచీదేవి, గ్రామ, వార్డు సచివాలయ అధికారి మంజులవాణి, జివిఎంసి జోనల్ కమిషనరు కె.చక్రవర్తి, ఎపిడి వై.సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని కాశీపురం గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఆదిరెడ్డి వరలక్ష్మి, పార్టీ రావికతం మండల పరిశీలకులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ బుధవారం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నీటి సంఘం డైరెక్టర్ బండారు శ్రీరామ్మూర్తి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మధురవాడ : జివిఎంసి ఎనిమిదో వార్డు సాగర్ నగర్‌లో ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ల పంపిణీలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా పింఛను డబ్బులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లొడగల అప్పారావు, వార్డు అధ్యక్షుడు చెట్టిపల్లి గోపీ, జనసేన వార్డు అధ్యక్షుడు శాఖారి శ్రీనివాస్, కూటమి నాయకులు చిక్కాల విజయ బాబు, దొరబాబు, సారిపల్లి శ్రీను, మంగాదేవి, నాగోతి సత్యనారాయణ, కె.అచ్యుతరావు పాల్గొన్నారు.

గాజువాక : జివిఎంసి 71వ వార్డు శ్రీరామ్‌నగర్‌లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను లబ్ధిదారులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు, వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు బుధవారం పంపిణీ చేశారు.

నూతన పింఛన్ల మంజూరు

అనకాపల్లి : అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లను బుధవారం టిడిపి మండల అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి), జనసేన పార్టీ నాయకులు చదరం నాగేశ్వరరావు, ఆడారి గోవిందరావు, పీలా తాతు నాయుడు, రాపేటి రామ్‌కుమార్, పల్లెల గణేష్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యనిర్వాహక కార్యదర్శి ఈశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ సిరి చందన పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న పప్పు రాజారావు

బుచ్చయ్యపేట : మండలంలో నూతనంగా 19 స్పౌస్ పెన్షన్లు మంజూరైనట్లు ఎంపీడీవో కె శివప్రసాద్ నారాయణ తెలిపారు. బుధవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కొత్త పింఛన్లు అందజేశారు. కూటమి నాయకుల పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న టిడిపి నేత బాబీ

ప్రజాశక్తి 7
గురువారం 2 అక్టోబర్ 2025

బల్క్‌డ్రగ్ పార్క్‌ను రద్దు చేయాలి

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి- నక్కపల్లి:బల్క్ డ్రగ్ పార్క్‌ను నిలుపుదల చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని మత్స్యకార గ్రామాల సంఘాల అధ్యక్షులు చొక్కా అప్పారావు తెలిపారు. మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత దీక్షలు బుధవారం నాటికి 18 వ రోజుకు చేరింది. 33 మత్స్యకార సంఘాల నాయకులు మత్స్యకారులు తలపెట్టిన ఉద్యమానికి మద్దతు ప్రకటించి, ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చొక్కా అప్పారావు మాట్లాడుతూ, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా మత్స్యకారుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారన్నారు. తీర ప్రాంతాల్లో రసాయన పరిశ్రమలు ఏర్పాటు చేసి, సముద్రాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చి మత్స్యకారుల జీవితాన్ని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. పరిశ్రమల కాలుష్యం కారణంగా ఈ ప్రాంతంలో మత్స్య సంపద నశించి పోవడంతో మత్స్యకారులు వలస బాట పట్టాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల కాలుష్యం కారణంగా మత్స్యకారులు క్యాన్సర్, ఊపిరితిత్తులు, శ్వాసకు సంబంధించిన వ్యాధులు బారినపడి అనేకమంది మృత్యువాత పడ్డారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికే రాజయ్యపేట గ్రామ ప్రజలు కాలుష్యం కారణంగా అనేక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే వారి ఉనికికే ప్రమాదం వాటిల్లుతుందన్నారు. మత్స్యకారుల ఉపాధి జీవనం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆలోచించి, బల్క్ డ్రగ్‌ను నిలుపుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘాల నాయకులు యుజ్జల సూరిబాబు, యుజ్జల రాజు, బోదిన నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సత్యనారాయణ, నాయకులు పిక్కి తాతీలు, గోసల సోమేశ్వరరావు, చొక్కా కాశీ,చేపల సోమేష్, ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

బల్క్‌డ్రగ్ ఉద్యమానికి అండగా నిలవాలి

మాజీ మంత్రి గుడివాడకు వినతి

నక్కపల్లి:బల్క్ డ్రగ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా తలపెట్టిన మత్స్యకార ఉద్యమానికి అండగా నిలవాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను రాజయ్యపేట మత్స్యకారులు కోరారు. వైసిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో బుధవారం విశాఖలో మంత్రి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను మత్స్యకారులు కలిసి సమస్యను విన్నవించారు. బల్క్ డ్రగ్ పార్క్ నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ 18 రోజుల నుండి శాంతియుత రిలే దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే తమ ఉపాధి, ఉనికికి ప్రమాదం వాటిల్లు తుందన్నారు. తమ జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకుని బల్క్ డ్రగ్‌ను వ్యతిరేకిస్తూ తాము చేపట్టిన ఆందోళనకు మద్దతు తెలపాలని మాజీ మంత్రి గుడివాడను కోరారు. అండగా నిలుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు లోడగల చంద్రరావు, గొర్ల బాబురావు, మత్స్యకార నాయకులు ఎరిపిల్లి నాగేష్, పిక్కి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమర్‌ను కలిసిన నాయకులు

అభినందిస్తున్న సిబ్బంది

డిప్యూటీ ఎంపిడిఒగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ మండల డిప్యూటీ ఎంపీడీఓగా ఉలబాల శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అచ్యుతాపురం నుంచి ఆయన ఎక్కడికు బదిలీపై వచ్చారు. ఇక్కడ డిప్యూటీ ఎంపిడివోగా పని చేస్తున్న బాబురావు అచ్యుతాపురం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావుకు బదిలీ అయిన డిప్యూటీ ఎంపీడీవో బాబురావుతో పాటు మండల పరిషత్ సిబ్బంది నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉలబాల శ్రీనివాసరావుకు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రారంభించిన నాయకులు

తాగునీటి పథకం ప్రారంభం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలో ఉపమాక పంచాయతీ శివారు కొండ వెనుకపాలెం గ్రామంలో జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటా కుళాయి నీరు సరఫరాను నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, సర్పంచ్ ప్రగడ వీరబాబు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయప్రకాష్, కూటమి నాయకులు కొప్పిశెట్టి వాసు, తోలేటి శ్రీనివాస్, పాము గణేష్, సత్తిబాబు, చందర్రావు, కనకం పాల్గొన్నారు.

చెట్టును తొలగిస్తున్న స్థానికులు

రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్టు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో పలు ప్రాంతాల్లో బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో కొమిర గ్రామంలోని రోడ్డుకు అడ్డంగా చెట్టు పడిపోయింది. దీంతో ట్రాఫిక్పడిపోయిన కు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. దీంతో గ్రామస్తులు, యువకులు కలిసి పడిపోయిన చెట్టును తొలగించడంతో ట్రాఫిక్ కష్టాలు తీరాయి.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలో చినదొడ్డుగల్లు గ్రామంలో ఉపాధ్యాయులు జె లక్ష్మీనారాయణ, రజిత దేవి దంపతులు విద్యార్థులకు బుధవారం విద్యాసామాగ్రిని అందజేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులతో సరస్వతీదేవి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు జయ లక్ష్మీనారాయణ రజిత దేవి దంపతులు చేతులమీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్,జామెంట్రీ బాక్సులు, పెన్నులు, అట్టలు, నోట్ పుస్తకాలు వంటి విద్యా సామాగ్రిని అందజేశారు.

నక్కపల్లి:అక్షర ఆంధ్ర (ఉల్లాస్) కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ టీచర్స్ కు ఎంపీడీవో డి.సీతారామరాజు పుస్తకాలు అందజేశారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం వాలంటీర్ టీచర్స్‌తో సమావేశం నిర్వహించి, వారందరికీ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక వెలుగు డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 2 వేల మందికి, ఉపాధి హామీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 1500 మంది ఉపాధి శ్రామికులకు మొత్తం 3 వేల 500 మందికి చదువు నేర్పించాలన్న సంకల్పంతో, ప్రతి పదిమందికి ఒక వాలంటీర్ టీచర్ ద్వారా చదువు నేర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శ్రీనివాస్, ఉపాధి ఏపీవో భాగ్యలత పాల్గొన్నారు.

పుస్తకాలను అందజేస్తున్న ఎంపిడిఒ

చెక్కును అందజేస్తున్న పద్మావతి

రూ.5లక్షల ఆర్థిక సహాయం

ప్రజాశక్తి -గొలుగొండ:మండలంలోని పాకలపాడు గ్రామానికి చెందిన ద్వారపూడి త్రిమూర్తులు మృతి చెందడంతో వారి కుటుంబానికి పార్టీ ప్రమాద బీమా పథకం కింద రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ చెక్కును స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి బుధవారం నామినిగా ఉన్న త్రిమూర్తులు సతీమణి ద్వారపూడి లక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తల కోసం పెట్టిన ఈ సహాయం బాధిత కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. త్రిమూర్తులు కుటుంబానికి పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం తెలుగుదేశం పార్టీ బాధ్యత అని ఈ సందర్భంగా పద్మావతి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు అడిగర్ల నానిబాబు, పాకలపాడు టిడిపి నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

3న బహిరంగ వేలం

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని కృష్ణదేవిపేట ఆర్ అండ్ బి సెక్షన్ చోద్యం జంక్షన్‌లో రెండు వేప చెట్లు, లింగంపేట శివారున చెట్లు తొలగించుటకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. ఈ చెట్లు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి రావని చెప్పారు. పాటలో పాల్గొనే వారు జీఎస్టీ గుర్తింపు సంఖ్య, ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ముందుగా పది వేల ధరావత్తుగా చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. 3వ తేదీన చోద్యం కూడలిలో ఈ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కళాకృతులతో సూక్ష్మ కళాకారుడు రవి

సూక్ష్మ కళాకారుడి ప్రతిభ

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలో చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి తన ప్రతిభను చాటాడు. అక్టోబర్ రెండవ తేదీన గాంధీ జయంతి, విజయదశమి పురస్కరించుకొని మహాత్ముని చిత్రరూపం, దుర్గాదేవి అమ్మవారి ప్రతిరూపాన్ని చెక్కపై చెక్కి తన ప్రతిభను ప్రదర్శించాడు. ఈ సందర్భంగా రవిని పలువురు అభినందించారు.

వైభవంగా సారె ఊరేగింపు

ప్రజాశక్తి- నక్కపల్లి:నక్కపల్లిలో దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైభవంగా సారే ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి అమ్మవారికి సారే సమర్పించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉపమాకలో కామాక్షి దేవి ఆలయం వద్ద, ఉద్దండ పురం దుర్గాదేవి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. భక్తులు అన్న సమారాధనలో పాల్గొన్నారు.

ముగిసిన వృత్తి విద్యాశిక్షణ

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలో గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఒకేషనల్ కోర్స్ విద్యార్థులకు 10 రోజుల నుండి నిర్వహించిన ఇంటర్న్‌షిప్ కార్యక్రమం బుధవారం ముగిసింది. డొంకాడలో సెల్ పాయింట్‌లో విద్యార్థులకు మొబైల్ రిపేర్ వర్క్, సర్వీసెస్ వంటి వాటిపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు యం.సాయి చందు పాల్గొన్నారు.

శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

గర్భిణుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి హుకుంపేట:హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి . టి.విశ్వేశ్వర రావు నాయుడు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. రోగులను స్వయంగా పరీక్షించి చికిత్సలు అందించారు. గర్భిణులకు సుఖ కాన్పులు, రోగులకు సమయపాలనతో వైద్యం అందించాలంటూ ఇచ్చారు. తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఉన్నతాసుపత్రులకు రిఫర్ చేయాలన్నారు.

పెద్దేరు నుంచి నీరు విడుదల

ప్రజాశక్తి-మాడుగుల:మాడుగులతో పాటు మండలంలోని బుధవారం మధ్యాహ్నం సుమారుగా రెండు గంటల సేపు భారీ వర్షం కురిసింది. దీంతో కాలువలు ఉధృతంగా ప్రవహించాయి. పెద్దేరు జలాశయంకు ఈ వర్షం కారణంగా 245 క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరుతుందని. ప్రస్తుతం జలాశయం నీటి మట్టం 137 మీటర్లు కు, 136.60 మీటర్లు ఉందని జలాశయం పర్యవేక్షణ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. దీంతో 200 క్యూసెక్కులు నీటిని స్పిల్వే గేటు ద్వారా విడుదల చేయడం జరిగిందన్నారు.

సిహెచ్‌సిలో సదుపాయాలు కల్పించాలి

- మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు

ప్రజాశక్తి -మాడుగుల: మాడుగుల సిహెచ్‌సిలో వైద్యుల కొరత లేకుండా, మౌలిక సదుపాయాలు కల్పించి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పేర్కొన్నారు. బుధవారం మాడుగుల కేంద్రంలో సిహెచ్‌సిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోటపాడు సిహెచ్సి భవనానికి 5 కోట్ల 60 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయగా పనులు వేగవంతంగా జరిగాయన్నారు. మాడుగుల ఆసుపత్రి భవన నిర్మాణానికి 5 కోట్ల 29 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయగా 2024 ఎన్నికల సమయానికి 90శాతం పనులు జరిగాయన్నారు. ఇక్కడ ఉన్న 30 పడకల ఆసుపత్రిని 50 లేక 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్ది వైద్యుల కొరత లేకుండా చూడడంతో పాటు ఐదు ఎకరాల మధ్యలో ఉన్న ఆసుపత్రి నిర్మాణం తో పాటు ప్రహరీ గోడను మౌలిక సదుపాయాలను కల్పిం చాలని సూచించారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు ముఖ ద్వారం అయిన మాడుగుల సిహెచ్సికి అధిక సంఖ్యలో రోగులు తరలి వస్తారని, ఈ ప్రాంతానికి ఇదే పెద్దదిక్కుగా ఉన్నప్పటికీ ఇక్కడున్న వైద్యులను డిప్టేషన్‌పై ఇతర ప్రాంతాలకు పంపించడం దారుణ మన్నారు. మహిళలకు అత్యవసరమైన గైనకాలజిస్ట్ లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు దేవి, దుర్గాలమ్మ అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళపరెడ్డి వెంకటరాజారామ్, సిడిసి చైర్మన్ సుంకరి శ్రీను,మాజీ ఎంపీపీ పెదబాబు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాస్, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ జవ్వాది వరహాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బూడి

ముఖ్యమంత్రికి ఆత్మీయ స్వాగతం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విశాఖపట్టణం ఎయిర్ పోర్టులో ప్రజా ప్రతినిధులు, అధికారుల ఆత్మీయ స్వాగతం పలికారు. విజయనగరం జిల్లాలో పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొనేందుకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆయన ట్రాన్సిట్ హాల్ట్‌లో భాగంగా బుధవారం ఉదయం విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ఈ క్రమంలో ఎంపీ శ్రీభరత్, ప్రభుత్వ విప్ గణబాబు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్టు చైర్మన్ సీతంరాజు సుధాకర్, ఎపి గ్రోవర్స్ ఆయిల్స్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గండిబాబ్జీ, సిఎంఒ కార్యదర్శి ప్రద్యుమ్న, జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో విజయనగరం వెళ్లారు.

చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు, మేయర్

ప్రభుత్వ అనుమతి లేకుండా మెడికల్ కాలేజీల నిర్మాణం ఎలా చేస్తారు?

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి-కోటవురట్ల : ప్రభుత్వ అనుమతి లేకుండా మెడికల్ కళాశాల నిర్మాణాలు ఎలా చేస్తారని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. మాకవరపాలెం మండలంలో భీమ బోయిన పాలెం గ్రామంలో బుధవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో కూటమి ప్రభుత్వం నిలిపివేసిందంటూ తప్పుడు ప్రచారం చేయడం పట్ల మరో మారు తనదైన శైలిలో స్పందించారు. గత ప్రభుత్వం కేవలం తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టారని పేర్కొన్నారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రజలను, విద్యార్థులను మభ్య పెట్టేందుకే నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. జీవో లేని మెడికల్ కళాశాలకు ప్రజల నుంచి, రైతుల నుంచి భూములు సేకరించి ప్రజలను మోసం చేయడం తగదని హితవు పలికారు. కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ, జనసేన పార్టీ ఇన్చార్జి సూర్యచంద్ర, స్థానిక సర్పంచ్ నందకిషోర్, అల్లు నాయుడు, తహసిల్దార్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

జిఎస్‌టి తగ్గుదలపై ప్రచారం భేష్.. అమలులో తుస్..

పర్యవేక్షణ బాధ్యత తమది కాదంటున్న కమర్షియల్ టాక్స్ అధికారులు

ప్రజాశక్తి-యలమంచిలి : జిఎస్‌టి తగ్గింపుపై ప్రచారం ఊపందుకుంది. ఒక్కో కుటుంబానికి నెలకింత పొదుపు జరుగుతోందని అధికారులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు ఊదరగొడుతున్నారు. కాని ఆచరణలో జిఎస్‌టి తగ్గింపు అమలు జరుగుతుందా? అంటే లేదనే సమాధానం వస్తోంది.

కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజలపై భారీగా పన్నులు విధిస్తూ ఎనిమిదేళ్ల క్రితం జిఎస్‌టిని తీసుకొచ్చింది. ఈ ఎనిమిదేళ్లలో ప్రజలను నిలువ దోపిడీ చేసిన ప్రభుత్వం, ఇప్పుడు కంటి తుడుపు చర్యలుగా జిఎస్‌టి స్లాబ్‌లను తగ్గించింది. ఇది దీపావళి కానుక అని మోడీ చెప్పుకోవడంతో పాటు ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.15వేలు వరకు ఆదా అవుతుందని ప్రచారం చేస్తున్నారు. అంటే ఎనిమిదేళ్లలో ఇంత మొత్తంలో ప్రభుత్వం ప్రజల నుండి దోపిడీ చేసినట్లే కదా? అలాంటిది రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం జిఎస్‌టి తగ్గింపును ఘన విజయంగా చెప్పుకుంటూ తన తలకెత్తుకొని పెద్ద ఎత్తున ప్రచారానికి పూనుకుంది. ఒక వైపు కూటమి పార్టీలను, మరో వైపు ప్రభుత్వ యంత్రాంగాన్ని ఇదే పనిలో పెట్టి పెద్ద ఎత్తున ప్రచారం చేయిస్తోంది. కాని ఆచరణలో ఎక్కడా ధరలు తగ్గిన దాఖలాలు కనిపించడం లేదు. యలమంచిలి పట్టణంలో ఒక్క షాపంటే ఒక్క షాపు దగ్గర కూడా గతంలో ఎంత ధర ఉండేది, తగ్గిన ధర ఎంత అన్న బోర్డులు కనిపించడం లేదు. ఏ ఒక్క షాపులోనూ తగ్గించిన ధరలకు అనుగుణంగా అమ్మకాలు జరగడం లేదు. ఇదే విషయాన్ని కమర్షియల్ టాక్స్ అధికార్లను ప్రజాశక్తి ఫోన్‌లో ప్రశ్నిస్తే ఆ బాధ్యత తమది కాదని, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లది అంటూ చెప్పారు.

ప్రచారంపైనా దాటవేత ధోరణే

ఇక కమర్షియల్ టాక్స్ అధికారులు ప్రచారంలో, బాధ్యతల విషయంలోనూ దాటవేత ధోరణే ప్రదర్శిస్తున్నారు. జిఎస్‌టి తగ్గింపుపై ప్రచారానికి యలమంచిలి మండలానికి కమర్షియల్ అధికారి స్వర్ణలత హాజరవుతున్నారని యలమంచిలి ఎంపిడిఓ శ్రీనివాస్ చెప్పారు. కాని కమర్షియల్ అధికారి స్వర్ణలతను వివరణ కోరగా అచ్యుతాపురంలో ఉంటున్న సింధురెడ్డి యలమంచిలి నోడల్ ఆఫీసర్‌గా నియమించబడ్డారని పేర్కొన్నారు. సింధురెడ్డి మాట్లాడుతూ జిఎస్‌టి అమలు చేసే బాధ్యత మండలంలో ఎంపిడిఓలది, మున్సిపాలిటీల్లో కమిషనర్లదని ప్రజాశక్తికి వివరించారు. టాక్స్‌ల గురించి తమకేం తెలుసని ఎంపిడిఓ కె.శ్రీనివాసరావు బదులిచ్చారు. మొత్తంగా ఒకరిపై ఒకరు బాధ్యతలు నెట్టివేసుకుంటున్నారు.